RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి188 పేజీలు 04 బుధవారం24డిసెంబర్2025

# ఎక్కడున్నా రాష్ట్రానికి పట్టుకొస్తా..

మన సాక్షి గొంతుక డెస్క్ అసెంబ్లీ సమావేశాలు ముగిసే 3వ తేదీ సాయంత్రం నోటీసులు ఇవ్వమని చెప్పారని తనకు సమాచారం ఉందని హరీశ్ రావు అన్నారు.



కొందరు అధికారులు తమ పోస్టింగుల కోసం అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో అందరూ చూశారని, రాజకీయ కక్షతో ఇబ్బంది పెడితే మీకు అదేగతి పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి మెప్పు కోసం అతిగా చేస్తే మూల్యం తప్పకుండా చెల్లించుకుంటారని అన్నారు. తమకు త్యాగాల చరిత్ర ఉందని.. అరెస్టుకు భయపడేది లేదన్నారు. అరెస్టు చేస్తే చేసుకోండి.. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని అన్నారు. అతిగా వ్యవహరిస్తున్న ప్రతి అధికారి పేర్లు బుక్‌లో నోట్ చేస్తున్నామని, అక్రమాలు, అరాచకాలు, సెటిల్‌మెంట్లు అన్ని రికార్డు అవుతూనే ఉన్నాయని వార్నింగ్ ఇచ్చారు. ఎక్కువ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని అన్నారు. చివరకు సర్వీసు నుంచి రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా, కేంద్ర సర్వీసులలో ఉన్నా తిరిగి రాష్ట్రానికి పట్టుకొస్తామని హరీశ్ రావు అన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి..

## కొత్త సర్పంచులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు








మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక సందేశాన్ని విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన వారిని "సోదర సోదరీమణులు" అని ఆప్యాయంగా సంబోధిస్తూ, వారిపై ఉన్న గురుతర బాధ్యతను గుర్తుచేశారుప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజాప్రతినిధులు, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం సూచించారు. "మంచి పాలన అందించి, మీ పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలి" అని సీఎం ఆకాంక్షించారు. అవినీతికి తావు లేకుండా, పారదర్శకమైన పాలనను ప్రజలకు చేరువ చేయాలని, తద్వారా ప్రజల మన్ననలు పొందాలని ఆయన కొత్త పాలకవర్గాలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, పల్లె ప్రగతికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

# నోబెల్ సాధిస్తే. వందకోట్లు ఇస్తాం..

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామని చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్‌ను క్వాంటం అప్లికేషన్ల ద్వారా అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. సామర్థ్యాలు, వేగం, కచ్చితత్వం లాంటివి క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించే అవకాశం ఉంటుందని అన్నారు.ఓ ట్రాన్స్‌ఫర్మేషనల్ ఛేంజ్ క్వాంటం ద్వారా సాధించేందుకు ఆస్కారం ఉంది. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ ను భారతీయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఏ సాంకేతికత అయినా విప్లవమైనా ఏపీ సారథ్యం వహిస్తుంది. ఎవరినీ అనుసరించదు అని చంద్రబాబు పేర్కొన్నారు.





## ప్రతిపక్ష కూటమిపై దాడులొద్దు

మన సాక్షి గొంతుకడెస్క్మహారాష్ట్ర లోజరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యుత్సాహంతో ఎవరూ కూడా ప్రతిపక్ష కూటమి నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగొద్దని తమ కూటమి శ్రేణులను కోరారు జరిగిన మహారాష్ట్ర బీజేపీ కోర్ టీం సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# దమ్ముంటే. సహకార ఎన్నికలు వెంటనే పెట్టాలి





మన సాక్షి గొంతుక డెస్క్ సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిలో నియమిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని, దమ్ముంటే ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.ప్రజా సమస్యల నుండి ప్రతిపక్షాలు మాట్లాడకుండా చేసేందుకే రేవంత్ రెడ్డి కేసుల పేరుతో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్టు చేస్తామని మీడియాకు లీకులు ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఫలానా కేసులో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్టు చేస్తామని కెమెరాల ముందుకు వచ్చి స్పష్టంగా చెప్పాలని సవాల్ విసిరారు.

# చెక్ పవర్ రద్దు ఫేక్ న్యూస్..



మన సాక్షి గొంతుక డెస్క్ ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దుపై కొనసాగుతున్న ప్రచారానికి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ముగింపు పలికారు. ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు అంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అన్నారు.ప్రభుత్వం అలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదని సీతక్క స్పష్టం చేసారు. ఉప సర్పంచ్ ల అధికారాల విషయంలో జరుగుతున్నా అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కోరారు. సోషల్ మీడియాలో లేదా ఇతర మీడియా వేదికల్లో ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు




# తెలంగాణ సర్కార్ మరో సంచలననిర్ణయం...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 23 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పిఎసిఎస్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల డిసిసిబి ఎన్నికైన పాలకవర్గాలను రద్దు చేస్తూ ఈ నెల 19న అధికారిక ఉత్తర్వులు విడుదల అయిన విషయం తెలిసినదే. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నది ఇకనుండి నామినేట్ పాలక మండళ్లు గా సహకార సంఘాల పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలో నియామకాలు జరగనున్నాయి రాబోయే సంక్రాంతి పండుగలోపు పాలకవర్గాల ఏర్పాట్ల లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ప్రతి పీఏసీఎస్ కు 13 మందితో పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. అందులో చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు 11 మంది డైరెక్టర్లు ఉంటారు ఎస్సీ ఎస్టీ బీసీలకు మూడు డైరెక్టర్ పోస్టులు ప్రభుత్వం ఇవ్వనుంది అయితే సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే పాలకవర్గాల్లో ఈ అవకాశం దక్కనుంది ఎన్నికల ఖర్చులు గొడవలు లేకుండా శాంతియుతంగా జరగని కి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

# క్రైస్తవం అంటే జీవన విధానం నేర్పే మార్గం






**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 23, (మనసాక్షి గొంతుక)**క్రైస్తవం అంటే జీవన విధానం నేర్పే మార్గమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అధికారులు, పాస్టర్స్ తో కలిసి కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలను గౌరవిస్తూ అన్ని మతాలను రాష్ట్ర పండుగలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకు, దేశాలకే పరిమితం అవుతాయని కానీ క్రిస్మస్ పండుగ మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో చాలా గొప్పగా జరుపుకుంటారని తెలిపారు. ఏసు ప్రేమను పంచండి, శాంతిని నెలకొల్పాలనే సందేశం ఇచ్చారని దాన్ని ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు. ప్రేమను పంచే ప్రయత్నం చేసి దయా గుణాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడానికి విద్య ఒక్కటే మార్గం అని అన్నారు. విద్య ద్వారా మంచి గుర్తింపు, ఉపాధి దొరుకుతుందని తెలిపారు. పిల్లలు, యువకులు మత్తు పదార్థాలకు, మద్యపానానికి దూరంగా ఉండే విధంగా పాస్టర్స్ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డిఎస్ వెంకన్న, కమీషనర్ రాధాకృష్ణ, ఏసీపి భీమ్ శర్మ, కాంగ్రెస్ నేతలు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, భూర్ల శంకర్, తోట సత్యం, పాస్టర్లు దేవవరం, బాలస్వామి, కొండ థామస్, క్రిష్టియన్ సోదరీ సోదరీమనులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య పరీక్షలు ప్రారంభించిన సర్పంచ్ కిలారి

# మనోహర్ బాబు.



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**చింతకాని మండల కేంద్రంలో మంగళవారం నాడు లయన్స్ కంటి ఆసుపత్రికి వైరా వారి ఆధ్వర్యంలో చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలు ను స్థానిక సర్పంచ్ కిలారి మనోహర్ బాబు ప్రారంభించారు. కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే ఇలాంటి వైద్య సేవలను ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మన గ్రామంలో మరెన్నో తీసుకురావాలని గ్రామ ప్రజల ఆరోగ్యాలకు అన్ని విధాల సహకరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ ని లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు రవిచంద్ర శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిలారు జగన్ మోహనరావు, ఉప సర్పంచ్ కోల ఉమారాణి, కోల నాగేశ్వరావు, కిలారి బాబురావు, టీడీపీ జానిమియా, పొనుగోటి బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

# తెలిపిన కార్మిక వర్గం.

**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక** .సింగరేణి మైన్స్ ఏరియా యాజమాన్య వైఖరి పై మండిపడ్డ మడ్డి ఎల్లా గౌడ్.సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తూతూ మంత్రంగా జరిపెందుకు నిధులను కుదించడం పై యాజమాన్య వైఖరి పై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మండిపడ్డారు. మంగళవారం అర్జీ వన్ ఏరియా లోని గనులు డిపార్ట్మెంట్, ఓసిపి లలో గుర్తింపు సంఘం ఏఐటియుసి పిలుపు మేరకు బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు కార్మికుల కు నల్ల బ్యాడ్జీలు పెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకల పై సింగరేణి యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ ఐన కన్నతల్లి లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజున వేడుకలు చేయలేని దుస్థితిలో యాజమాన్యం ఉండడం బాధాకరమని కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం చేయకపోవడం 135 ఏళ్ళ చరిత్రలో మొదటిసారని ఆయన అన్నారు. సంస్థలో డబ్బులు లేవని సాకు చూపుతూ, నిరుత్సాహంతో, సింగరేణి యాజమాన్యం సంస్థ యొక్క ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించక పోవడం కేవలం జి.ఎం కార్యాలయాల వరకే పరిమితం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా గత కొద్ది రోజుల క్రితం అప్పనంగా 10 కోట్ల రూపాయలు పుట్ బాల్ క్రీడాకారుడు మెస్సీ తో పాటు ముఖ్యమంత్రి తో ఆడిన ఆటలకు ఇచ్చిన యాజమాన్యం, దానికి ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం మన సింగరేణి ఆవిర్భావ దినోత్సవం కు నిధులు మంజూరు చేయకపోవడంతో ఆగ్రహంతో గని కార్మికులు యాజమాన్యం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి కార్మిక వర్గ ఐక్యతను ఇటు యాజమాన్యానికి, అటు ప్రభుత్వానికి, హెచ్చరిక జారీ చేశారని ఆయన అన్నారు. కాగా ఈ నిరసన కార్యక్రమం లో భాగంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం జిడికె 11వ ఇంక్లైన్ లో, జిడికె 2వ ఇంక్లైన్ లో సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఓసిపి 5 లో బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సిద్దమల్ల రాజు లు మాట్లాడగా, ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు సిర్ర మల్లికార్జున్, మిట్ట శంకర్ , బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, దొంత సాయన్న, బుడిమె సమ్మయ్య, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, దాసరి శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, దాసరి అనిల్, వేముల అశోక్, గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 25న మహా మండల పడిపూజ

**అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త**



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో డిసెంబర్ 25న మహా మండల పడిపూజ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి ముస్తాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 25న గురువారం ఉదయం 6:30 గంటలకు గణపతి హెూమం, 10 గంటలకు మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, తదనంతరం లక్ష పుష్పర్చిన, సాయంత్రం 6:30 గంటలకు తిరు దీపారాధన హరిద్రా గణపతి పూజ, రాత్రి 8 గంటలకు వివిధ రకాల సుగంధ ద్రవ్య షతౌషదీ సహిత మహా బలాభిషేకం, రాత్రి 10 గంటలకు మహా నివేదన,పడి హారతి పూజా కార్యక్రమలు నిర్వహించినట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య అనుభూతిని పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు



## గుర్రంపోడులో మేకల గొర్రెల నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ జాల యాదయ్య

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**గుర్రంపోడు మండల కేంద్రంలో మేకల సమూహ నట్టల నివారణ కార్యక్రమం మంగళవారం స్థానిక సర్పంచ్ జాల యాదయ్య ప్రారంభించారు గుర్రంపోడు మండల కేంద్రంలో గొర్రెలు మరియు మేకల కోసం సమూహ నట్టల నివారణ (మాస్ డీవార్మింగ్) కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు గ్రామ సర్పంచ్ జాల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చేగొండి నరేందర్‌కు చెందిన గొర్రెల షెడ్డు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి రామ్ చరణ్ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్), స్వాతి (ఎల్.ఎస్.ఏ), రామేశ్వరమ్మ (ఓ.ఎస్) సేవలందించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తగుళ్ల వెంకటయ్య, తగుళ్ల యాదయ్య, జాల పెద్దసత్తయ్య, జాల నరసింహ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నట్టల నివారణ కార్యక్రమం ద్వారా గొర్రెలు, మేకల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని వక్తలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలు దగ్ధం



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర స్థానిక భగత్ సింగ్ సెంటర్ నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహాత్మా గాంధీ పేరును తొలగించి ఉపాధి హామీ చట్టానికి నిధులను భారీగా కోత విధించి గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధిని దెబ్బతీసే కుట్ర చేసిందని దీనివల్ల స్థానికంగా ప్రజలు ఉపాధిని కోల్పోయి వలస బాటలు పట్టే ప్రమాదం ఏర్పడిందని దీనిని వెంటనే రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ చట్టంలోని మార్పులను వ్యతిరేకిస్తూ సంఘం పిలుపుమేరకు జీవో కాపీలు దగ్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. చేసిన మార్పులను వెంటనే ఉపసంహరించుకోకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ సంఘం మండల అధ్యక్షులు షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు పడకంటి మురళి నాయుడు శ్రీరాములు షేక్ సైదులు రమేష్ శేషగిరి నాగేశ్వరరావు నాగరాజు పెంటి వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.




## భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక** . గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహనీయుడు శ్రీ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప రాజనీతిజ్ఞుడిగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసిన పీవీ నరసింహారావు తెలుగువారు కావడం మనందరికీగర్వకారణం.ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ కుటుంబాలకు ముందస్తు క్రిస్మస్ విందు
## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుంది



**గోదావరిఖని పట్టణం .మన సాక్షి గొంతుక.** గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ ఆర్కే గార్డెన్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని పట్టణంలోని క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రామగుండంలో అన్ని హంగులతో క్రిస్టియన్ భవన్ నిర్మాణపు పనులను త్వరలో ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే రామగుండం నియోజకవర్గంలో ఉన్న సుమారు 28 గుర్తింపు ఉన్న ప్రార్థనా మందిరాలకు(చర్చి లకు) సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ కానుకగా ఒక్కో ప్రార్థనా మందిరానికి 30 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మైనారిటీ సమాజాభివృద్ధికి ఎల్లప్పుడు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. రెండేళ్లలో ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి అందరి సహకారంతో అభివృద్ధి చేశామన్నారు. ఇదే క్రమంలో భవిష్యత్తులో తనకు మద్దతుగా నిలిచి మన ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## షైన్ హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు....

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల కేంద్రం లో గల స్థానిక షైన్ హై స్కూల్ లో సెమీ క్రిస్టమస్ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వస్త్రాధారణ అందరిని ఆకట్టుకుంది. చిన్నారులు శాంటాక్లేస్ వస్త్రాధారణ విశేష ఆకర్షణంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ పండగ యొక్క విశిష్టతను తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో, వేశధారణతో పాఠశాల ఆవరణం లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి నూతన,జిఎం ఆఫీసును, ప్రారంభించిన,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**సత్తుపల్లి డిసెంబర్ 23,. మన సాక్షి న్యూస్:సత్తుపల్లినియోజకవర్గం** లో,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తల్లాడ మండలం, పినపాక గ్రామం లో,సత్తుపల్లి పట్టణం, సింగరేణి ఆధ్వర్యంలో, పలు అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్నారు.తల్లాడ పినపాక గ్రామం లో – 33/11 సబ్ స్టేషన్ అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల సబ్ స్టేషన్ లు కలిపి మొత్తం పినపాక గ్రామం లో సుమారు 20 కోట్ల రూపాయలు తో శంకుస్థాపన కార్యక్రమం చేసిన ఉప ముఖ్య మంత్రివర్యులు శ్రీ బట్టి , ఎమ్మెల్యే రాగమయి దయానంద్. సత్తుపల్లి సింగరేణి ఆధ్వర్యంలో నూతన జి, యం ఆఫీస్ ను ప్రారంభించిన, భట్టి విక్రమార్క, రాగమయి దయానంద్. ముందుగా ఖమ్మం లో బట్టి ని,కలుసుకొని స్వాగతం పలికిన. రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తో కలిసి ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి కి,ఘన స్వాగతం పలికిన,డాక్టర్ మట్టా దయానంద్,సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కీ ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని హామీ ఇచ్చిన,శ్రీ బట్టి,పినపాక సర్పంచ్ ఎన్నికల్లోభారీ మెజారిటీ తో గెలిచిన. గుర్రం శ్రీను కి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీజీనపీడీసీల్ యం డి, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ గిడ్డంగుల రాయల నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్, సి పి, అడిషనల్ కలెక్టర్ ఏ సి పి, ఏ యం సి చైర్మన్ లు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెం గ్రామంలో గేదెల షెడ్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం...




**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఇందిరా మహిళా డైరీ పథకంలో భాగంగా గేదెల షెడ్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని అధ్యక్షతన జరిగిన లబ్ధిదారుల సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ మాతంగి సురేష్ నిబంధనలు వివరించారు.మధిర నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో ఒక్కో మండలానికి కోటి రూపాయలు చొప్పున ఈ పథకం కోసం నిధులు మంజూరు అయ్యాయన్నారు.నిబంధనల మేరకు నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి రెండు రోజుల వ్యవధిలో 62వేల రూపాయలు చెక్ చేస్తారన్నారు.మరో 12వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా లభిస్తాయని ఆ నిధులు కూడా వెంటనే ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామంలో 121 మంది గేదెలు పొందేందుకు లబ్ధిదారులను గుర్తించగా షెడ్ నిర్మాణం కోసం 14 మంది దరఖాస్తు చేసుకోగా అందరికీ మంజూరు చేసినట్లు తెలిపారు.మిగతా వారికి కూడా గ్రామ పంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే షెడ్ లు మంజూరు చేస్తామన్నారు.ఉపసర్పంచ్ పల్లా కొండలరావు మాట్లాడుతూ షెడ్ లు నిర్మాణంలో రైతుల సూచనలు,సలహాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా మార్పులు చేయాలని,షెడ్ నిర్మాణం కోసం ఇచ్చే ఎమౌంట్ ను పెంచాలని కోరారు.మూడవ వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య,సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి చలమల అజెయ్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ దారెల్లి రమేష్, పంచాయతీ అసిస్టెంట్ కొత్తపల్లి రమేష్,లబ్ధిదారులు బోయినపల్లి నవీన్, వడ్డెబోయిన వంశీ,సరస్వతి, శీలం వెంకటేశ్వర్లు, బోయినపల్లి నాగరాజు,రాము తదితరులు పాల్గొన్నారు. గేదెల షెడ్ నిర్మాణంలో నిబంధనల్లో లోపాలపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నిబంధనలు గేదెలను కాపాడేలా లేవని, నిబంధనలు రైతులకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.

# ఇక్ఫాయ్ యూనివర్సిటీలో మార్చి 26, 27న (2026) కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ అంతర్జాతీయ సదస్సు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మండల దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఇక్ఫాయ్ యూనివర్సిటీలో మార్చి 26, 27న (2026) కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌లో అభివృద్ధుల అంతర్జాతీయ సదస్సు కార్యక్రమం ఉంటుందని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇక్ఫాయ్ ఉపకులపతి (ఇన్‌చార్జ్) ప్రొ. టి. కోటిరెడ్డి మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో నాణ్యమైన పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ అకాడెమిక్ సహకారాన్ని ప్రోత్సహించాలనే విశ్వవిద్యాలయ దృఢ సంకల్పానికి ఈ సదస్సు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ డా. ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ సదస్సు అకాడెమిక్ అద్భుతత, బలమైన పరిశోధనా పరిపాలన అంతర్జాతీయ అనుసంధానంపై సంస్థ దృష్టికి అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. డైరెక్టర్ ప్రొ. కె. ఎల్. నారాయణ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చెయిన్ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇది సంస్థలోని బహుళశాఖీయ పరిశోధనా సంస్కృతిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. కీ నోట్ ప్రసంగాలు, సాంకేతిక పత్రాల ప్రజెంటేషన్లు మరియు ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అకాడెమిషియన్లు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు యువ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రొఫెసర్–ఇన్‌చార్జ్ ప్రొ. సందీప్ కుమార్ పాండా మాట్లాడుతూ (ఐసిఏసిఐఎంఎల్) –2026లో జర్మనీ, ఇటలీ, యూఏఈ దేశాల నుంచి అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన నిపుణులు కీ నోట్ ఉపన్యాసాలు ఇవ్వనున్నారని తెలిపారు. అలాగే ఐఐటి రూర్కీ, ఎన్ఐటి మేఘాలయ వంటి ప్రముఖ భారతీయ సంస్థలకు చెందిన విశిష్ట విద్యావేత్తలు కూడా ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. సదస్సులోని అకాడెమిక్ కఠినత ప్రచురణ అవకాశాలపై మాట్లాడిన డా. పి. పవన్ కుమార్, విభాగాధిపతి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్, ఈ సదస్సు స్పష్టంగా నిర్వచించబడిన పత్రాల సమర్పణ పీర్–రివ్యూ ప్రక్రియను అనుసరిస్తుందని వివరించారు. అత్యుత్తమ నాణ్యత గల ఎంపికైన పత్రాలను టేలర్ ఫ్రాన్సిస్ సంస్థ, సిఆర్ సి ప్రెస్ ముద్రణకింద ప్రచురించనుందని, దీనివల్ల పరిశోధనలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ప్రభావం లభిస్తుందని తెలిపారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. పి. రోహిణి మాట్లాడుతూ ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏ వన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటెలిజెంట్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అత్యాధునిక రంగాలను కవర్ చేసే సాంకేతిక ట్రాక్‌లు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రారంభ దశ పరిశోధకులకు ఈ సదస్సు ద్వారా విలువైన అనుభవం, నెట్‌వర్కింగ్ అవకాశాలు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## మంత్రిని కలిసిన నూతనంగా ఎన్నికైన కన్నాలసర్పంచ్.

# పాలకవర్గం




గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక పాలకుర్తి మండలం కన్నాల గ్రామం బాధ్యతగా పనిచేయండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది .. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు...... డి. సి.సి.అధ్యక్షులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసిన కాంగ్రెస్ పార్టీ కన్నాల ఎలక్షన్ ఇన్చార్జి గుండేటి రాజేష్ .కన్నాల గ్రామపంచాయతీ సర్పంచ్ మల్కరామస్వామి.. కన్నాల గ్రామపంచాయతీ మీ సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలపాల అనే లక్ష్యంతో ఉన్నానని సర్పంచ్ కోరగా మంత్రిగారు స్పందించి గ్రామాభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తన సలహాలు సూచనలు తీసుకుంటూ తనకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని అన్నారు.. ఉపసర్పంచ్. చాంద్ పాషా.వార్డు మెంబర్లు. బుజ్జక్కపు రాజేశ్వరి. సాజిద్ పాషఏసజ్జు. క్రాంతి.సరేందర్.. కుడికాల సురేష్. సిరిపురం శ్రీధర్..రామచందర్.. సంతోష్.. తదితరులు కలిసిన వారిలో ఉన్నారు




## దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం నవశకం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో ఇటీవల కొంతమంది దళితులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని నవసకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అన్నారు.ఈ ఘటనకు పై పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని మండల నవ శకం ఇన్చార్జ్ అంబేద్కర్ నాగరాజు,బోనకల్ మండలం నవసకం ఇన్చార్జ్ తోటపల్లి సురేష్, మధిర మండలం నవశకం ఇన్చార్జి మోదుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల మెట్ల మార్గంలో భక్తుల భద్రతపై ఆవేదన వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




గోదావరిఖని పట్టణం. మనసాక్షి గొంతుక గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా కాకా వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సందర్భంగా, తిరుమల మెట్ల మార్గంలో నెలకొన్న దయనీయ పరిస్థితులపై పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.భక్తితో మెట్ల మార్గం ద్వారా కొండలెక్కుతున్న సమయంలో అక్కడ ఏర్పడిన పరిస్థితులు తన మనసును తీవ్రంగా కలచివేశాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఏడుకొండల మెట్ల మార్గం అత్యంత నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు.మెట్ల దారి పొడవునా ప్లాస్టిక్ వ్యర్థాలు, కన్‌స్ట్రక్షన్ వేస్ట్ పేరుకుపోయి ఉండటం వల్ల భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని అన్నారు. టాయిలెట్ ఇన్నోవేషన్ల పేరుతో ఏర్పాటు చేసిన కమోడ్లు, మెట్ల మధ్యలో పెట్టిన స్టీల్ ట్రేల కారణంగా భక్తులు సరిగా నడవలేని ప్రమాదకర పరిస్థితి నెలకొందని, కాళ్లకు గాయాలయ్యే అవకాశం అధికంగా ఉందని తెలిపారు.అంతేకాకుండా, కనీసం ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు కూడా మెట్ల మార్గంలో అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి మెట్టు వద్ద భక్తులు బస్సులు, కార్ల మధ్య నుంచి ప్రాణాలకు తెగించి రోడ్డు దాటాల్సి వస్తోందని, ఇది భక్తుల భద్రతపై తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ పరిస్థితులపై ఏపీ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించి, తిరుమల మెట్ల మార్గంలో తక్షణమే మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.భక్తుల భద్రత, శుభ్రత, గౌరవంతో దర్శనం జరగడం అత్యంత ప్రాధాన్యమని, తిరుమల వంటి పవిత్ర క్షేత్రంలో ఇటువంటి పరిస్థితులు కొనసాగడం అనర్థమని ఆయన స్పష్టం చేశారు.

## పాఠశాలకు త్రాగునీటి ట్యాంకును బహుకరించిన కొత్త సర్పంచ్



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల తండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అయిన యమ్ పి యూ పి యస్ రంగుండ్ల తండకు నూతనంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఆంగోతు గోపాల్ నాయక్ పాఠశాలకు త్రాగునీటి కోసం అడిగిన వెంటనే 300 లీటర్ల సామర్థ్యం గల సింథటిక్ ట్యాంక్ బహుకరించడం జరిగింది. ప్రమాణ స్వీకారం జరిగిన రెండవ రోజునే(చదువుల ఒడి బడి కోసం ) ఒక గొప్ప పునాది వేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో ఉన్న సమస్యలు అన్ని పరిశీలించి సాధ్యమైనంత త్వరలో అన్ని సమస్యలు తనతో పాటు గ్రామస్థులు మరియు గ్రామ యువకుల సహకారంతో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు గోపాల్ నాయక్ , ఉప సర్పంచ్ మన్య బంగారి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, రాజేష్ , హరి,నెహ్రూ, రాము, సందీప్, పకిరా,కోటేష్, బాలాజీ, రమేష్,కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా పండుగ హరీష్ ముదిరాజ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు చెందిన మేకలగట్టు గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్‌గాఎన్నికైన పండుగ హరీష్ ను జనగాం జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించడమైనది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాముల నాయక్ పండుగ హరీష్ కి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు.గ్రామ స్థాయిలో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఉప సర్పంచ్ బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ ఈ నియామకం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.పండుగ హరీష్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధి,ప్రజాసమస్యల పరిష్కారం, పారదర్శక పాలన దిశగా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు,గ్రామ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు

## బండి మీది రాజు కుటుంబానికి అండగా ఉంటా




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో బైక్ అదుపు తప్పిన ప్రమాదంలో మృతి చెందిన బండిమీద రాజు. మృతదేహానికి నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని రకాల ప్రభుత్వం సహాయంతో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహాయంతో ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మృతునికి భార్య సునీత ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతుని అంత్యక్రియలకు కావలసిన ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామంలోని ఎంతో మంది యువకులు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు అందరు సాయంతో మరింత ఆర్థికంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ మాదిగ, కొలన్ మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, బడే కుమార్ ,బుర్ర శంకర్, నాయకులు మేతరి లక్ష్మయ్య,కట్టెల కృష్ణయ్య, బడే కృష్ణయ్య, బడే శ్రీకాంత్, బడ బాలయ్య, బక రామకృష్ణయ్య, మరి పల్లి బాల మల్లేష్, మర్రిపల్లి బాలరాజ్, గురక రవి, బోరియా యాదయ్య, కట్టెల మహేందర్ ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 1వ వార్షికోత్సవం కృతజ్ఞత స్తుతి కూడిక కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం శ్రీరాం పల్లి గ్రామం లో పాస్టర్ : గిద్యోను ఆధ్వర్యంలో సమృద్ధి జీవ ప్రార్థన మందిరం లో 1వ వార్షికోత్సవం కృతజ్ఞతా స్తుతి కూడిక, కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వాక్యోపదేశకులుగా దైవ సేవకులు ఎం ఇమ్మానుయేలు హెబ్రోన్ చర్చ్ హైదరాబాద్ వారు చర్చి మొదటి వార్షికోత్సవ కృతజ్ఞత కూడికను ఉద్దేశించి ప్రసంగించారు. మరియు ముఖ్య అతిథులుగా ఈ ఎస్.యోహాను నల్లగొండ, రెవరెండ్ :దుబ్బ. డేవిడ్ రాజు బేతనీ ప్రార్థనా మందిరం సాయి ప్రతాప్ నగర్ హాలియా వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు అదేవిధంగా హైదరాబాదు హెబ్రోను చర్చ్ నుండి హాస్టల్ సహోదరులు హాజరయ్యారు. మరియు సురభి రాంబాబు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు హాలియా, నక్కల లింగారెడ్డి (ఇవాంజెలిస్ట్) మన సాక్షి గొంతుక రిపోర్టర్ హాలియా,పాస్టర్ పున్నయ్య హాలియా, పాస్టర్ వెంకటేశ్ సాయి ప్రతాప్ నగర్ హాలియా పాస్టర్ : డేవిడ్ శ్రీరాం పల్లి బ్రదర్: దానియేలు శ్రీరాంపల్లి, బ్రదర్: ఆంజనేయులు వి బి నగర్, బ్రదర్ : కె.ప్రసాద్ తమ్మడపల్లి, బ్రదర్ :రమణయ్య తమ్మడపల్లి, ఇమ్మానుయేలు తమ్మడపల్లి, ఎఫ్రాయిం, మనీష్, సోమ్లా నాయక్ చెట్టు తండా, హనుమంతు నగర్ హాలియా మరియు సమృద్ధి జీవ ప్రార్థన మందిరం సభ్యులు శ్రీరాంపల్లి ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## వీధి దీపాల ఏర్పాటుతో అభివృద్ధి కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలో పెంబర్తి గ్రామ పంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం అనంతరం రెండవ రోజు గ్రామ 12 వ వార్డు మెంబర్ ఆవుల ప్రశాంత్ రెడ్డి వార్డు ప్రజలకు ఎలక్షన్ కు ముందు ఇచ్చిన మాట ప్రకారం వీధి దీపాలు తన సొంత ఖర్చులతో 12వ పరిధిలో ఏర్పాటు చేయించారు.తను చేసిన అభివృద్ధి పనులకు గ్రామస్తులు,వార్డు ప్రజలు ప్రశంశల వర్షం కురిపించారు.మున్ముందు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

## మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి అనే నేను

### మహాలింగపురం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం నూతన ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా శాంతియుత వాతావరణంలో జరిగింది. గ్రామపంచాయతీ సెక్రటరీ యామసాని తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపర్‌డెంట్, స్పెషల్ ఆఫీసర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి నూతన గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉపసర్పంచ్‌గా అంతారం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వార్డు సభ్యులు తమ తమ పదవులకు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది తన వ్యక్తిగత విజయం కాదని, గ్రామ ప్రజల సమిష్టి విజయం అని పేర్కొన్నారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదు, సేవకేనని స్పష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, విద్య%-%యువత పురోగతి, ఆరోగ్యం%-%పారిశుధ్యం, మహిళా సాధికారత, రైతులు%-%కార్మికుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.గ్రామంలో రాజకీయాలకు అతీతంగా పాలన సాగుతుందని, ఐక్యతతో ముందుకు సాగితే మహాలింగాపురం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం నూతన పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపై చర్చించి అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది.



5వ వార్డు సభ్యుడు గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందికి

# ఘనంగా సన్మానం

**జగిత్యాల జిల్లా డిసెంబర్ 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలం లో పంచాయతీ ఎన్నికల్లో సాంగేమ్ కళ్యాణ్ 5వ వార్డు సభ్యుడి గా విజయం సాధించిన తరుణంలో ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది కార్మికులకు కళ్యాణ్ తన ఇంట్లో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా 5వ వార్డు సభ్యుడు కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది మీరు ఆరోగ్యంగా ఉంటేనే ఊరు ఆరోగ్యంగా ఉంటుందని వాడవాడలు శుద్ధిగా ఉంటాయని గ్రామనికి మీరు చేసే సేవ ఎంతో గొప్ప సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



శేరిగూడలో వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులకు ఉచిత

# ఆటో ప్రయాణం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** తనను సర్పంచ్ గా గెలిపిస్తే వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లేందుకు ఉచిత ఆటో ప్రయాణం కల్పిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు శేరిగూడ సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి. సర్పంచిగా ప్రమాణస్వీకారం అనంతరం ఉచిత ఆటో సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఇందుకోసం నూతన ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేసి పంచాయతీ కార్యాలయం వద్ద ఉంచారు. సేవలు వినియోగించుకునేందుకు ఫోన్ నెంబర్ ను అందుబాటులో ఉంచుతామన్నారు. తన సొంత డబ్బులతో డ్రైవర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. గ్రామస్తులకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.



# గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు

**జగిత్యాల జిల్లా డిసెంబర్ 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండల కేంద్రం లో గల 2500 పై చిలుకు గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు తాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ నల్ల నీరజ-సతీష్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ తనిఖీ చేసారు.అనంతరం వారు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం గొర్రెలకు మేకలకు నట్టల నివారణ కార్యక్రమం సందర్భంగాగొర్రెల మేకల పెంపక దారులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ఈ నెల 31 వరకు మండలం లోని అన్ని గ్రామాలలో కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోవెటరినరీ డాక్టర్ రవీందర్, స్టాఫ్ గంగాధర్, రాజశ్రీ, రవి,రమేష్, నిశాంత్,శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో భగ భగ హిందువులను కాపాడండి




**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్థానిక ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రముఖ సామాజిక కార్యకర్త దాసరి స్వప్న మహేష్ నిరసనలు తెలిపారు.ఐక్య రాజ్య సమితి జనరల్ దాడులను ఆపివేయాలని తెలిపిన ఇంకా డిసెంబర్ 23 న కూడా దాడులు చేయడం చాలా బాధాకరం అని అన్నారు. అక్కడి మన హిందువులు బిక్కు, బిక్కుమని ఇండ్లళ్ళలో దాచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.దేవాలయాలను ధ్వంసం చేయడం మహా పాపం అని బాధపడ్డారు.గత వారం బంగ్లాదేశ్ లోని మమైన్ సింగ్ లో బాలకా ప్రాంతం లో దైవ దూషణ ఆరోపణలపై హిందువు యువకుడు దీపు చంద్రదాస్ ను కొట్టి చంపి ఆయన శవం చుట్టూ నృత్యం చేయడం విషాద సంఘటను దాసరి స్వప్నమహేష్ తీవ్రంగా ఖండించి నిందుతులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బంగ్లా దేశ్ లోని హిందువులను రక్షించాలని చేతులెత్తి నమస్కారించి కోరారు. అనంతరం నివాళులు అర్పించారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి





**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ జిల్లా :** మంచిర్యాల జిల్లా రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మన సాక్షి గొంతుక/మల్యాల,నేరెళ్ళ శ్రీనివాస్**మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో పద్మశాలి మార్కండేయ యూత్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వేముల మణికంఠ ఉపాధ్యక్షులుగా భోగశివకుమార్ కోశాధికారి కొండ బత్తిని శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ఎలిగేటి ఆదర్శ్ సహాయ కార్యదర్శి ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అల్వాల రమేష్



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** కడకంచి స్వామి దాస్, మహేష్ కుటుంబం, కడగంచి బచ్చయ్య ఇంటి వద్ద ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. 25 తేదీన క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా క్రైస్తవ సోదరి, సోదరులతో కలిసి మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఏసుప్రభువు జన్మదిన వేడుకలు ముందస్తుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభువుని ప్రార్థించి ప్రజలను కాపాడాలని లోకాన్ని రక్షించాలని వేడుకున్నారు.ప్రభువు పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చిన సంరక్షకుడని తెలిపారు. షాలేము ప్రార్థన మందిరం దైవజనులు పాస్టర్ సొలోమోను, పాస్టమ్మ మార్త, అల్వాల రమేష్, లాజర్, స్వామి దాస్, మార్క్, కర్రే సామెల్, అనువేష్, కార్తీక్,సోదరి సోదరీమణులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలం, కోన్నే గ్రామానికి చెందిన యాట కమలాకర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నేను ఉన్నాననే ధైర్యం చెప్పి ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి అంత్యక్రియలకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్. సర్పంచిగా గెలిచినా కానీ అనునిత్యం పేద ప్రజల కొరకే నా జీవితం అని ప్రజలు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్న ఆదుకోవడమే తన బాధ్యత అని అతి చిన్న వయసులో కమలాకర్ మరణం చాలా బాధగా ఉందని అన్నారు వారితో పాటు మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, ముదిరాజ్ సంఘం నాయకులు యాట రామచంద్రయ్య, ప్రభాకర్, సత్తయ్య, వార్డు సభ్యులు యాట నరేష్ , తేలు శ్రీనివాస్, కూరామ్ కనకయ్య, కురాము వెంకటయ్య, కొంక కనకయ్య ,పిట్టల ఇస్తారి, యాట ప్రభాకర్, యాట మహేందర్, తిరుమలేష్ ,అభినయ్ , తదితరులు పాల్గొన్నారు.